సాక్షి సిద్దిపేట

శుక్రవారం, 21 ఏప్రిల్, 2023

అడ్మిషన్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో వచ్చే విద్యాసంవత్సరంలో ఒకటో తరగతిలో ప్రవేశాలకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజనాభివృద్ధి శాఖ అధికారి ఫిరంగ్ తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 29లోగా జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. వచ్చేనెల 4న జిల్లా ఎస్టీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో డ్రా ద్వారా ఎంపిక చేస్తామని వివరించారు.




దావత్‌కు వెళ్లి వస్తూ...

దావత్‌కు వెళ్లివస్తూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. సదాశివపేట మండలం నందికంది గ్రామంలో గురువారం ఈ ప్రమాదం జరిగింది.

8లో

23న గురుకుల ప్రవేశ పరీక్ష

చేర్యాల(సిద్దిపేట): వచ్చే విద్యాసంవత్సరంలో జిల్లాలోని గురుకులాల్లో ఐదో తరగతి(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం ఈనెల 23న ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి, చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ అశోక్‌బాబు తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేర్యాల, హుస్నాబాద్, మిట్టపల్లి, తోగుట, ములుగు, ఎన్సాన్‌పల్లి గురుకుల విద్యాలయాల్లో పరీక్ష ఉంటుందన్నారు.



న్యూస్‌రీల్

ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న డీఆర్‌ఓ లక్ష్మికిరణ్

సిద్దిపేటరూరల్: ఓపెన్ స్కూల్ టెస్ట్, ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో లక్ష్మీకిరణ్ ఆదేశించారు. గురువారం పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో విద్యాశాఖ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఓపెన్ టెస్ట్ పరీక్షలు ఈ నెల 25 నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకు జరుగుతాయని, ఇంటర్మీడియెట్ పరీక్షలు ఈనెల 25 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఎడ్యుకేషన్, రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రాన్స్‌పోర్టు, పోస్టల్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఓపెన్ టెస్ట్‌కోసం జిల్లాలో 743 మంది ఐదు సెంటర్లలో ఎగ్జామ్స్ రాస్తారని, ఇంటర్ పరీక్షలు 1,122 మంది ఆరు కేంద్రాల్లో రాస్తారని వివరించారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలెటర్లను నియమించామన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మాస్ కాపీయింగ్ లేకుండా చూడాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని పరీక్ష కేంద్రాల్లో సమకూర్చాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, విద్యుత్‌శాఖ అధికారి మహేశ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గజ్వేల్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన



ఇఫ్తార్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటిస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివిధ అభివృద్ధి పనుల్లో పాల్గొంటారని వివరించారు. మదీనా మజీద్ ఆవరణలో సాయంత్రం నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు హాజరవుతారని పేర్కొన్నారు.

ఏర్పాట్లను గురువారం ఆయన మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫొద్దీన్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మైనార్టీ సెల్ లీడర్లు విరాసత్‌అలీ కలిసి పరిశీలించారు.

గొల్లకురుమల సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న శ్రీహరి యాదవ్

చిన్నకోడూరు(సిద్దిపేట): గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. గురువారం చిన్నకోడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గొల్లకురుమలు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య, మండల అధ్యక్షుడు రాజు, నాయకులు పోచయ్య తదితరులు ఉన్నారు.

ఆస్పత్రుల్లో నో ఫైర్ సేఫ్టీ

- తనిఖీల్లో బయట పడుతున్న లోపాలు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ఆరు ఆస్పత్రులకు కంప్లైయిన్స్ రిపోర్ట్
- జిల్లా వ్యాప్తంగా గతేడాది 234 అగ్నిప్రమాదాలు

సిద్దిపేటలో పట్టణంలోని విశ్వధర, ఆరోగ్య, అరుణోదయ దయాగ్నస్టిక్స్, సన్‌రైజ్ హాస్పిటళ్లను అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించడం లేదని గుర్తించారు. యాజమాన్యాలకు అగ్నిమాపకశాఖ అధికారులు కంప్లైయిన్స్ రిపోర్ట్ అందజేశారు. నెల రోజుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు బిగించాలని ఆదేశించారు.



ఓ ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సాక్షి, సిద్దిపేట

జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించడంలేదు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ అధికారులు జిల్లాలోని ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేస్తున్నారు.

యాజమాన్యాల ఇష్టారాజ్యం

- ప్రైవేట్ ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, హోటల్స్ ఫైర్‌సేఫ్టీ పాటించాలి. కానీ.. కొందరు అవేమీ పట్టించుకోకుండ భవనాలు నిర్మించారు. రెండు భవనాల మధ్య కనీసం 6 మీటర్ల ఖాళీ స్థలం ఉండాలి. కనీసం సెట్ బ్యాక్ నిబంధన పాటించలేదు. చాలా హాస్పిటళ్లు ఇళ్లలో నిర్వహిస్తున్నారు.
- కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ అనుమతుల కోసమే యాంటీ ఫైర్ పరికరాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఆస్పత్రుల వద్దకు అగ్నిమాపక వాహనం వెళ్లే పరిస్థితి లేదు. కొన్నింటికి మెట్లు మాత్రమే ఉన్నాయి. ఎమర్జెన్సీ ద్వారాలు, స్టేర్‌కేస్ సౌకర్యాలు లేవు. విద్యుత్ వ్యవస్థ కూడా సక్రమంగా లేదు.
- అగ్నిమాపకశాఖ అధికారులు ప్రైవేట్ హాస్పిటళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఎన్ని ఉండాలి? ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎన్ని ఏర్పాటు చేసుకోవాలో సూచిస్తున్నారు. నెలరోజుల్లో పరికరాలు ఏర్పాటు చేయనిపక్షంలో నోటీసులు జారీచేయనున్నారు. అనుమతి రద్దు చేయాలని వైద్యారోగ్యశాఖకు సిఫార్సు చేయనున్నారు.

గతేడాది అగ్ని ప్రమాదాల వివరాలు

ఫైర్ స్టేషన్	అగ్ని ప్రమాదాలు	నష్టం
సిద్దిపేట	89	రూ. 1.22 కోట్లు
గజ్వేల్	47	రూ. 27.14 లక్షలు
దుబ్బాక	42	రూ. 20.50 లక్షలు
హుస్నాబాద్	56	రూ. 23.30 లక్షలు

సేఫ్టీ పాటించాలి....



ఆస్పత్రులు, హోటల్స్, కాంప్లెక్స్, ఇతర భవనాలు ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలి. 18 మీటర్ల ఎత్తులో నిర్మించే రెసిడెన్షియల్ భవనం , 15 మీటర్ల ఎత్తులో నిర్మించే కమర్షియల్ భవనానికి ఎన్‌వోసీ తప్పనిసరి. ఎత్తుతో సంబంధం లేకుండా పాఠశాలలు, కాలేజీలు, ఫంక్షన్ హాల్స్, సినిమా థియేటర్స్ యాజమాన్యాలు అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ తీసుకోవాలి.

– సురేశ్ కుమార్, ఏడీఎఫ్ఓ

తెలంగాణలో అభివృద్ధి భేష్

- మహారాష్ట్ర రైతు నాయకుల ఆకాంక్ష
- సిద్దిపేట జిల్లాలో పర్యటన, అభివృద్ధిపై అధ్యయనం

గజ్వేల్: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి మంచి ఫలితాలనిస్తోందని, మండే వేసవిలో జలసవ్వడి అబ్బురపరుస్తోందని.. ఇలాంటి అభివృద్ధి మహారాష్ట్రలో రావాలని కోరుకుంటున్నామని ఆ రాష్ట్ర రైతు నాయకులు అభిప్రాయపడ్డారు. గురువారం విజయ్‌దేగదేకర్, జగదీశ్ ముండేల నేతృత్వంలోని రైతు నాయకుల బృందం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లో పర్యటించింది. బృందానికి గజ్వేల్ నియోజకవర్గంలో అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి స్వాగతం పలికారు. ముందుగా ములుగులోని ఫారెస్ట్రీ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీలను బృందం సందర్శించింది. ఆ తర్వాత మర్కూక్‌లోని రైతువేదికల కార్యకలాపాలను ప్రతాప్‌రెడ్డి వారికి వివరించారు. కొండపోచమ్మసాగర్‌ను సందర్శించి కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోస్తున్న తీరును తెలుసుకున్నారు. వర్గల్ మండలం సింగాయపల్లి అటవీ ప్రాంతంలో సహజ అడవుల పునరుత్పత్తి పథకం కింద చేపట్టిన పనులు పరిశీలించారు. గజ్వేల్‌లో నిర్మించిన వెజిటబుల్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను సందర్శించారు. కోమటిబండగుట్టపై మిషన్ భగీరథ హెడ్ వర్క్స్ ప్రాంతంలో మంచినీటి సరఫరా తీరు పరిశీలించారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్, కలెక్టరేట్, పోలీసు కమిషనరేట్‌ను చూశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర రైతు నాయకులు మాట్లాడుతూ తమ రాష్ట్రంలోని విదర్భ, అమరావతి తదితర ప్రాంతాల్లో సాగునీటికి రైతులు గోస పడుతున్నారని, ఆత్మహత్యలు కూడా చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఇక్కడి వ్యవసాయం ముందంజలో ఉన్నదని కొనియాడారు.



మల్లన్న సాగర్ పంప్ హౌస్‌ను పరిశీలించిన మహారాష్ట్ర రైతులు

ప్రజలకు సేవచేయలేని పదవులు ఎందుకు?



ఎంపీపీ మానసకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు

సమస్యలు పరిష్కరించకపోతే రాజీనామా చేస్తాం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలంలోని సర్పంచులు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస సమక్షంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాలపల్లె సర్పంచ్ బత్తుల మల్లయ్య మాట్లాడుతూ «గ్రామస్తులకు తాగునీరు అందించడం కోసం విద్యుత్ మోటార్ల రిపేరు చేయించిన. వీధి దీపాలు బిగించిన. పల్లె ప్రకృతి వనానికి పైపులైన్ కోసం పైపులు కొన్న. ఏడాది క్రితం ఎలక్ట్రికల్ దుకాణంలో అప్పుచేసి రూ.1.10 లక్షల సమాన్ తెచ్చిన. ఎనిమిది నెలల నుంచి పైసా నిధులు రాలేదు. డబ్బులు అడిగితే వడ్లు అమ్మి రూ. 80 వేలు కట్టిన. ఇంకా రూ.30 వేలు అడిగితే మక్కలు అమ్మి ఇస్తనని చెప్పిన» అని ఆవేదన వ్యక్తం చేశాడు. 12 మంది సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు గ్రామాల్లో ప్రజల నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఏకరువు పెట్టారు. సమస్యలు పరిష్కరించకపోతే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పందిల్ల, మడద, రాములపల్లి, నాగారం, ఉమ్మాపూర్, పోతారం(ఎస్), జిల్లెలగడ్డ, మీర్జాపూర్, భల్లునాయక్ తండా, గాం

ప్రజాసేవే ఎస్‌బీఐ లక్ష్యం

జనరల్ మేనేజర్ మంజుశర్మ

గజ్వేల్: ప్రజా సేవే లక్ష్యంగా ఎస్‌బీఐ ముందుకుసాగుతోందని జనరల్ మేనేజర్ మంజుశర్మ అన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ఎర్రవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు టీవీ, ఆటవస్తువుల పంపిణీని గురువారం ఆమె ప్రారంభించారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ కోసం సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు ఎస్‌బీఐ తరపున సహకరిస్తామన్నారు. ఎర్రవల్లి అంగన్‌వాడీ కేంద్రానికి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజియన్ హెడ్ పి.సత్యానీరజ, గజ్వేల్ శాఖ మేనేజర్ సుజాత, ఫీల్డ్ ఆఫీసర్ సత్తిబాబు, సర్పంచ్ బాలమణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



ఎర్రవల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్క నాటుతున్న మంజుశర్మ

న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా జడ్జి రఘురాం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. రఘురాం

సిద్దిపేట అర్బన్: వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం కోరారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని రైతువేదికలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పంటల బీమా, భూసమస్యలు, నకిలీ విత్తనాలు, పంట నష్టం పరిహారం తదితరాల కోసం రైతులు సలహా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, మిట్టపల్లి సర్పంచ్ వంగ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, సిద్దిపేట బార్ అసోసియేషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పరశురాం రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత సిద్దిపేట 'ఏఆర్ వన్'



వాలీబాల్ టీం సభ్యులతో సీపీ శ్వేత, అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్

సిద్దిపేటకమాన్: సిద్దిపేట డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో గురువారం సిద్దిపేట ఏఆర్ వన్ టీం, సిద్దిపేట టౌన్ టీమ్స్ మధ్య జరిగిన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను సీపీ శ్వేత తిలకించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఏఆర్ వన్ టీం విన్నర్, రన్నరప్‌గా టౌన్ టీమ్స్ నిలిచింది. విజేత టీమ్ కెప్టెన్ ఆర్ఐ రామకృష్ణ, ఆర్ఎస్ఐ సాయిప్రసాద్, టీమ్ సభ్యులను సీపీ అభినందించారు. త్వరలో బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటుపాలు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



కోహెడలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

కోహెడ(హుస్నాబాద్): కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. ప్రజాచైతన్య యాత్ర గురువారం కోహెడకు చేరుకుంది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో కార్మికులు, కర్షకులకు చేసింది శూన్యమన్నారు. రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. వ్యాపారులు 73 లక్షల కోట్ల దేశ సంపదను విదేశాల్లో దాచుకున్నారని పేర్కొన్నారు. హిందువుల పేరిట బీజేపీ రాజకీయం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడం లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. సీపీఐ పోరాటంతోనే గౌరవెల్లి– గండిపల్లి వరదకాల్వ వచ్చిందని గుర్తుచేశారు. సాగునీరు ఎప్పుడిస్తారని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మద్రి వెంకటస్వామి, గడిపె మల్లేశం, పోత్తిరెడ్డి వెంకటరెడ్డి, బాలమల్లు, లక్ష్మి, పద్మ, కనుకుంట్ల శంకర్, ముంజ గోపి, భోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరసాగర్‌లో నో ప్లాస్టిక్ ఉద్యమం



మహిళకు వెండి నాణెం అందజేస్తున్న కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి



క్షీరసాగర్ గ్రామపంచాయతీ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలతో గ్రామస్తులు

- కేబీఆర్ ఫౌండేషన్ సరికొత్త ఆలోచన
- ప్రజల నుంచి మంచి స్పందన
- ఈనెలాఖరు వరకు కొనసాగనున్న సేకరణ

ములుగు(గజ్వేల్) : ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతోంది. ప్రభుత్వం కట్టడికి ప్రయత్నిస్తున్నా..ఆశించిన ఫలితం రావడంలేదు. ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన కేబీఆర్ ఫౌండేషన్ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నడుం బిగించింది. ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చేందుకు వెండి నాణెలు ఇస్తామని ప్రకటించింది.

ములుగు మండలం క్షీరసాగర్ హైదరాబాద్‌కు చేరువలో ఉంది. ఇప్పుడిప్పుడే ప్రగతి వైపు పరుగులు పెడుతోంది. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ కొన్యాల మమత నిర్ణయించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, వస్తువులు సేకరించి తెచ్చి ఇచ్చిన వారికి 10 గ్రాముల వెండినాణెం ఇస్తామని ప్రకటించారు. తూకం వేసేందుకు స్థానిక గ్రామపంచాయతీ వద్ద కాంటా ఏర్పాటు చేశారు. గురువారం నుంచి ప్రారంభించిన ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగనుంది. ఇంకేముంది గ్రామస్తులు ప్లాస్టిక్‌పై యుద్ధం స్టార్ట్ చేశారు. మొదటి రోజు గ్రామస్తులు 200 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించగా ఫౌండేషన్ తరఫున 20 వెండి నాణెలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాదమ్మ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రామంలో బస్‌స్టాండ్, మినిరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించాం. అనేక సేవాకార్యక్రమాలు చేపట్టాం. ఎంపీటీసీ మమత ప్రజాప్రతినిధిగా ప్రజాసేవలో భాగస్వాములవుతున్నారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం నడుం బిగించాం. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వెండి నాణెలు బహుమతిగా ఇస్తున్నాం. గ్రామాన్ని నో ప్లాస్టిక్ విలేజ్‌గా మారుస్తాం.

– కేబీఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల మమతాబాల్‌రెడ్డి

క్లుప్తంగా

చికిత్స పొందుతున్న టీచర్ మృతి


భానోతు రవీందర్ (ఫైల్)

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల పరిధిలోని అంతక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు భానోతు రవీందర్(43) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పాఠశాల హెచ్ఎం రంగనాయక్ తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పరిధిలోని రాయికల్తండాకు చెందిన రవీందర్ 2018లో అంతక్కపేట పాఠశాలకు వచ్చాడు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ జిల్లాలోని ఓ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఆసుపత్రిలో గుండె పోటుకు గురై మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సిద్దిపేటకమాన్: కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహం లభ్యమైంది. సిద్దిపేట వన్టౌన్ ఎస్ఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట కొత్త బస్టాండ్ సమీపంలోని సులభ్ కాంప్లెక్స్ వెనకాల సుమారు 35 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహాన్ని ఆర్టీసీ సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండి దుర్వాసన వస్తోంది. మూడు, నాలుగు రోజుల క్రితం మృతిచెంది ఉండవచ్చని, మృతుడి మెడలో దేవుడి తాయత్తు ఉండగా, బ్లూకలర్ పాయింట్, తెలుపు రంగు షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. ఫిట్స్ లేదా సడన్గా గుండెపోటు లేదా వడదెబ్బతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీఓ కార్యాలయ చౌరస్తా, మోడ్రన్ బస్టాండ్ చౌరస్తాల్లో తమ సిబ్బందితో కలిసి ఐదు రోజుల క్రితం డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో 12 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. గురువారం వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రూ.29వేల జరిమానా విధించారు.

మిత్రుడినంటూ ఫోన్కాల్
మెడికల్ ఎమర్జెన్సీ అంటూ టోకరా

వర్గల్(గజ్వేల్): సైబర్ కేటుగాళ్లు అమాయకులను ఏదోరకంగా బురిడీ కొట్టిస్తూనే ఉన్నారు. ఫ్రెండ్నని నమ్మించి మెడికల్ ఎమర్జెన్సీ ఉందంటూ వర్గల్ మండల వాసిని బోల్తా కొట్టించి ఒకరు రూ.75,000 కాజేశారు. ఆపై బాధితుడు అప్రమత్తమై జాతీయ హెల్ప్లైన్ నంబరుకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం సిద్దిపేట సీపీ ఎన్.శ్వేత ఒక ప్రకటనలో వెల్లడించారు. మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన బాధితుడికి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. ఫ్రెండ్ను అంటూ నమ్మబలికాడు. మెడికల్ ఎమర్జెన్సీ ఉందని, త్వరగా డబ్బులు కావాలని ఒక నంబరు పంపించాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు మిత్రుడు ఆపదలో ఉన్నాడనే భావనతో మరో ఆలోచన లేకుండా ఆ నంబరుకు రూ.75,000 పంపించాడు. ఆ తర్వాత ఆ నంబరుకు ఫోన్ చేయగా, స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో సైబర్ నేరగాళ్లు తనను మోసం చేశారని గుర్తించి 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు.

కుంభమేళాకు రండి

నారాయణఖేడ్: న్యాల్కల్ మండలం రాఘవాపూర్ సమీపంలోని మంజీరానది వద్ద ఈ నెల 24నుంచి జరిగే మంజీరా కుంభమేళాకు రావాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్కు ఆహ్వానపత్రిక అందజేశారు. రాఘవాపూర్ సిద్దిసరస్వతి దేవస్థానం పీఠాధిపతి కాశీనాథ్బాబా, ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో గురువారం బండి సంజయ్ను కలిశారు.

కేతకిలో నేటి నుంచి శతచండీ మహాయాగం


ఆలయ ఆవరణలో చలువ పందిళ్ల ఏర్పాటు

ఝరాసంగం(జహీరాబాద్): లోక కల్యాణార్థం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు శత చండీ మహాయాగం నిర్వహించనున్నారు. కేతకి ఆలయ పాలక మండలి చైర్మన్ ఎస్.వెంకటేశం కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. కేతకి ఆలయ ఆవరణలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే మహాయాగానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాయాగానికి వివిధ జిల్లాలోని ఆశ్రమాల పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని లింగన్న పేటకు చెందిన దేశపతి సుదర్శన శర్మ, 25 మంది వేదపండితులచే యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఆలయ ఆవరణలో అరటి చెట్లు, మామిడి ఆకుల తోరణాలతో ఏర్పాట్లు చేస్తున్నారు. యాగానికి వచ్చే భక్తులకు మూడురోజులపాటు అన్నప్రసాదాలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

కార్యక్రమ వివరాలు

- శుక్రవారం ఉదయం 6గంటలకు గురుప్రార్థన, గణపతి పూజ, గోపూజ, పుణ్యవాచనం, పంచగవ్య ప్రాశన, చండీ పారాయణ, శ్రీ యంత్ర స్థాపన పూజ, యోగిలి బలి, మంగళహారతి, సాయంత్రం 5:30 నిమిషాలకు ఆవాహిత దేవతాపూజ, నవార్ణజపం, మహామంగళహారతి, రాజోపచార పూజ.
- శనివారం ఉదయం 8గంటలకు ఆవాహిత దేవతా పూజ, శ్రీ యంత్ర స్థాపన పూజ, చండీ పారాయణ, మహామంగళహారతి, యోగిని బలి, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 5:30 గంలకు ఆవాహిత దేవతా పూజ, నవార్ణజపం, మహామంగళహారతి, రాజోపచార పూజ.
- ఆదివారం ఉదయం నుంచి ఆవాహిత దేవతా పూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠ, చండీ వాహనం, నవార్ధమంత్ర హవనం, ప్రాయచిత్త హోమాలు, బలి ప్రదానం, మహా పూర్ణాహుతి, సుహాసిని కుమారి పూజ, కలశోద్వాసన, అవబృత స్నానము, మహాదాశీర్వచనము, ఋత్విక్ సన్మానం, తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్నం 12 గంటలకు మహాపూర్ణాహుతి పూజతో ముగించనున్నారు.

శివనామస్మరణ

అమావాస్య కావడంతో కేతకిలో భక్తుల రద్దీ

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయం భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. గురువారం అమావాస్య కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, జలలింగానికి పూజలు చేశారు. గర్భగుడిలోని పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

ప్రత్యేక పూజలు

అభిషేకం, కేశఖండనం, కంట్లం, గుండం, వాహన తదితర ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ఆవరణలోని బసవణ్ణమందిరం, నాగులకట్ట, బలభీముడి ఆలయం, పోగడ చెట్టు, నవగ్రహాల ఆలయాల్లో కూఆ పూజలు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.


పూజలు అందుకుంటున్న పార్వతీపరమేశ్వరులు


కేతకిలో క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య


కర్రోల్ల వెంకటరాములు (ఫైల్)

కౌడిపల్లి(నర్సాపూర్): వ్యవసాయంలో నష్టం.. సాగు కోసం రెండు బోర్లు వేయడంతో అప్పు పెరిగింది. దీంతో తీర్చే మార్గం లేక రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్నలో గురువారం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, ఎస్ఐ శివప్రసాద్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కర్రోల్ల వెంకట్రాములు (47) తనకున్న మూడెకరాల పొలంలో వరి సాగు చేస్తున్నాడు. పంట సాగు కోసం అప్పు చేసి రెండు బోర్లు వేశాడు. సాగులో నష్టాలు రావడంతో పాటు గతేడాది వ్యవసాయం కోసం తీసుకొచ్చిన ట్రాక్టర్ ఫైనాన్స్ డబ్బు కట్టాల్సిన సమయం వచ్చింది. కుల సంఘం వద్ద తెచ్చుకున్న రూ. 5 లక్షలు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై ఇంటి బయట కొట్టంలో బుధవారం రాత్రి పురుగు మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలపడంతో నర్సాపూర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య శ్యామల, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ రాజేందర్తో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు రాకేష్, టీపీసీసీ డెలిగేట్స్ రవీందర్రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస రావు పరామర్శించారు.

వీఓఏలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి


వీఓఏలకు మద్దతు తెలిపుతున్న శ్రీకాంత్గౌడ్ తదితరులు


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సాయిలు

పటాన్చెరు టౌన్: వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్గౌడ్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు పటాన్చెరు మండల పరిషత్ కార్యలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గురువారం గడీల శ్రీకాంత్ గౌడ్, గోదావరి అంజి రెడ్డి తదితరులు వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వీఓఏలు అనేక పనులు చేస్తున్నా, వస్తున్న జీతం తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, పుణ్యవతి, కావలి వీరేశం, నరేందర్గౌడ్, రాజుగోపాల్యాదవ్, సంగమేశ్, అజ్జు, ధన్రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

ఝరాసంగం(జహీరాబాద్): ఐకేపీ వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. ఝరాసంగం ఐకేపీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఐడీ కార్డులు అందించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు పద్మారాణి, కార్యదర్శి నింగమ్మ, ప్రధాన కార్యదర్శి ఖాజామియా, కోశాధికారి వసంత్ పాల్గొన్నారు.

లారీలో నుంచి రోడ్డుపైకి హిటాచీ



త్రుటిలో తప్పిన ప్రమాదం

రామాయంపేట(మెదక్): ట్రాలీ లారీలో తరలిస్తున్న హిటాచీ ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయిన సంఘటన గురువారం రామాయంపేటలో జరిగింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. లారీలో హిటాచీని సిద్దిపేట వైపు తరలిస్తున్న క్రమంలో లారీ వెనుక చక్రం రోడ్డు డివైడర్ను ఢీకొంది. దీంతో హిటాచీ నడిరోడ్డుపై పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ రోడ్డుపై లేకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. మరో క్రేన్ సాయంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన హిటాచీని తొలగించారు.

ముస్లింల అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి

జిన్నారం(పటాన్చెరు): ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు మసీదుల్లో గురువారం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల్రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి

మున్సిపల్ చైర్పర్సన్ రుబీనా నజీబ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్బుజ్జి, కౌన్సిలర్లు మాజీద్, స్వప్న అభిషేక్ షెట్కార్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్లో...

నారాయణఖేడ్: బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో ముస్లింలకు గురువారం రంజాన్ తోఫాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

పటాన్చెరులో..

పటాన్చెరు టౌన్: సీఎం కేసీఆర్ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలో గురువారం ముస్లింలకు నీలం మధు ముదిరాజ్ దుస్తుల పంపిణీ చేశారు.


నారాయణఖేడ్: రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్రెడ్డి


దుస్తులు పంపిణీ చేస్తున్న నీలం మధు ముదిరాజ్

వ్యక్తి అదృశ్యం

సిద్దిపేటకమాన్: వ్యక్తి అదృశ్యమైన ఘటన సిద్దిపేట టూటౌన్ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కమాన్ ఏరియాలో నివాసముంటున్న కొర్తివాడ వెంకటేశం మానసికంగా ఇబ్బంది పడుతున్నానని, బతకాలని లేదని ఈనెల 19వ తేదీన లెటర్ రాసి ఇంట్లో పెట్టాడు. గురువారం ఉదయం ఇంట్లో వారికి గుడికి వెళుతున్నానని చెప్పాడు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో, అతడు రాసిన లెటర్ కుటుంబసభ్యులు గుర్తించి వెంటేశంకు ఫోన్ చేయగా, స్విచ్ఛాఫ్ అని వచ్చింది. చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో వెంకటేశం కుమారుడు రవితేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ను ప్రైవేట్ భవనంలోకి తరలించొద్దు


తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేట్ భవనంలోని తరలించొద్దని పట్టణ సీపీఐ కార్యదర్శి పి. వినోద డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నా, బైపాస్ రోడ్డు వైజంక్షన్ వద్ద నిర్మించిన ప్రైవేట్ భవనంలోకి తరలించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మి, ఎం.రమేష్, ఎండీ ముస్తఫా, ఉమర్, ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కుప్పను ఢీకొని వ్యక్తి మృతి


యాదయ్య(ఫైల్)

కొండపాక(గజ్వేల్): రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పను ఢీకొని ఒకరు మృతి చెందారు. కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రమైన కొండపాకకు చెందిన దొంతరబోయిన యాదయ్య(60) బుధవారం రాత్రి ఇంటి నుంచి బైక్పై రవీంద్రనగర్కు వెళుతున్నాడు. మార్గ మధ్యలో బిన్నీరైస్మిల్లు ఎదుట రోడ్డపై రైతు నర్సయ్య ధాన్యం కుప్ప పోసి కవర్ కప్పాడు. బైక్పై వెళుతున్న యాదయ్య ధాన్యం కుప్పను ఢీకొట్టాడు. దీంతో ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. అటుగా వెళుతున్నవారు చూసి యాదయ్య కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. 108లో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. తన తండ్రి మృతికి నర్సయ్య కారణమంటూ మృతుని కుమారుడు భాను ప్రకాశ్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా నర్సయ్య ఇంటి సమీపంలో యాదయ్య మృతదేహాన్ని ఉంచి కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. అరగంటపాటు ఆందోళన సాగడంతో ఉద్రిక్త పిరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ మృతుడి బంధువులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

ఎమ్మెల్యే రాజాసింగ్కు సన్మానం

న్యాల్కల్(జహీరాబాద్): గంగ్వార్ చౌరస్తా వద్ద గురువారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ను మండల బీజేపీ నాయకులు సన్మానించారు. బీదర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈశ్వర్సింగ్ ఠాకూర్ వేసే నామినేషన్ కార్యక్రమానికి రాజాసింగ్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీదర్ వెళ్తున్న ఎమ్మెల్యేను గంగ్వార్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు మల్లేష్, పూల సంతోష్, విశ్వనాథ్, ఓంకార్, సుదర్శన్రెడ్డి, నర్సింహులు తదితరులు రాజాసింగ్ను సన్మానించారు.


గంగ్వార్ వద్ద రాజాసింగ్ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సెల్టవర్ ఎక్కితే ఎలా?

వరుస ఘటనలతో పోలీసులకు తలనొప్పి

జోగిపేట(అందోల్): వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఇటీవలి కాలంలో సెల్టవర్లు ఎక్కి ఆందోళన వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. అధికారుల, ప్రజాప్రతినిధుల వద్దకో వెళితే సరిపోతుంది కదా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జోగిపేట పరిధిలో వారం రోజుల్లోనే ముగ్గురు టవర్పైకి ఎక్కి గంటల కొద్దీ అక్కడే ఉంటూ సెల్ఫోన్లో తమ డిమాండ్లు వ్యక్తపరిచారు. మొదటగా రాందాస్ తనకు డబుల్ బెడ్రూం రాకుండా రాజకీయ నాయకులే అడ్డుకుంటున్నారని నిరసన తెలిపాడు. పోలీసులు అతడిని కిందకు దింపేందుకు నానా కష్టాలు పడాల్సి వచ్చింది. బుధవారం అర్ధరాత్రి వరకు రాజశేఖర్ తమ కుటుంబంలో నలుగురు ఉన్నా ఒక్కరికి కూడా డబుల్బెడ్ రూం రాలేదని, ఇచ్చేంతవరకు తాను టవర్ దిగేది లేదంటూ రెండున్నర గంటల పాటు టవర్పై హల్చల్ చేశారు. ఎస్ఐ -2 పెంటయ్య సిబ్బందితో వచ్చి ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లి ఇప్పిస్తానని చెప్పి కిందకు దిగేలా చేశారు. గురువారం ఉదయం కూడా మరొక యువకుడు కూడా టవర్పై ఎక్కడానికి ప్రయత్నిస్తుండగానే అడ్డుకున్నారు. ఇలా ప్రతిరోజు ఎవరోఒకరు టవర్పైకి ఎక్కి నిరసన తెలుపుతున్నారు. టవర్ ఎక్కకుండా ఆ ప్రాంతంలో కంచె వేసి కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.


సెల్టవర్ పైన రాజశేఖర్(ఫైల్)

దావత్కు వెళ్లి వస్తుండగా...

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతి
- రంజాన్ వేళ విషాదం


సాక్లయిన్ (ఫైల్)


రిహాన్ (ఫైల్)

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): దావత్ కు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. సదాశివపేట సీఐ నవీన్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నందికంది గ్రామానికి చెందిన ఫిరోజ్ హవల్(మౌలానా) తన కుమారుడు సాక్లయిన్ (8), మరో బాలుడు రిహాన్(12)తో కలిసి బైక్పై వెళ్లి గురువారం సాయంత్రం మసీదులో రంజాన్ ప్రార్థనలు చేశాడు. అనంతరం మసీద్ సమీపంలో గల ఓ ఇంట్లో జరిగిన దావత్కు వెళ్లి ఇంటికి తిరుగు పయనమయ్యారు. నందికంది గ్రామంలో జాతీయ రహదారిని దాటుతుండగా సదాశివపేట నుంచి సంగారెడ్డి వైపు వెళుతున్న ట్యాంకర్ లారీ అతివేగంగా వీరి ప్రయాణిస్తున్న బైక్ను ఢీకొంది. దీంతో సాక్లిన్ ,రెహాన్లు తల పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఫిరోజ్ హవల్కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

డ్రైవర్ను అప్పగించాలంటూ పోలీసులతో వాగ్వాదం

ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు చిన్నారులు మృతి చెందార, వారి మృతికి కారణమైన డ్రైవర్ను తమకు అప్పగించాలంటూ కుటుంబ సభ్యులు, బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో డ్రైవర్ను పోలీసులు సదాశివపేట పోలీస్స్టేషన్కు తరలించారు.